టీవీలు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయిన జనం..

తొమ్మిదిన్నరేండ్లలో సాధించిన ప్రగతి, సృష్టించిన ఆస్తుల వివరాలతో స్వేద పత్రం ద్వారా తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వివరించడంతో రంగారెడ్డి జిల్లాలో జనం టీవీలతోపాటు సెల్‌ఫోన్లకు అతుక్కుపోయారు. లైవ్ వస్తున్నంత సేపు షాపులు, హోటళ్లు ఇలా ఎక్కడికక్కడ వీక్షించారు. ప్రముఖులు సైతం కేటీఆర్ పవర్ ప్రజెంటేషన్‌ను ఆసక్తిగా వీక్షించారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి ఏమిటి? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం ఏమిటి? వంటి ఎన్నో అంశాలను కేటీఆర్ ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వివరించడం అందరినీ ఆకర్షించింది. కేటీఆర్ చెప్పిన ప్రతి మాటనూ స్వాగతించడంతోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని బాటలు వేసిందని అన్ని వర్గాల ప్రజలు అభిప్రాయపడ్డారు.

- తొమ్మిదిన్నరేండ్లలో ఉమ్మడి జిల్లాలో ఎనలేని అభివృద్ధి, సంక్షేమం
- సంక్షోభంలోనూ ఆగని 'ప్రగతి' రథం
- కరువు నేలపై.. కృష్ణమ్మ నీటి గలగలకు పాలమూరు ఎత్తిపోతల పథకం
- భారీ పెట్టుబడులతో పారిశ్రామికరంగం అభివృద్ధి
- తలసరి ఆదాయంలో రాష్ట్రంలోనే అగ్ర భాగాన
- వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత
- రోడ్ల నిర్మాణాలతో రవాణా వ్యవస్థ మెరుగు
- తెలంగాణ భవన్‌లో 'స్వేదపత్రం' విడుదల చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- టీవీలకు అతుక్కుపోయి ఆసక్తిగా వీక్షించిన జనం

తెలంగాణ భవన్‌లో 'స్వేదపత్రం' విడుదల చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న జీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అప్పులు కాదు..

చెక్కుచెదరని అభివృద్ధి

రంగారెడ్డి, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ): 'ప్రభుత్వ మంటే ఇలా ఉండాలి.. పాలన ఇలా సాగాలని ప్రతి వ్యక్తి కోరుకునే విధంగానే తొమ్మిదిన్నరేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం నిర్విఘ్నంగా సాగింది. అభివృద్ధి పనుల కోసం ఎదురు చూసే పరిస్థితులు మారాయి. పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలే మారిపోయాయి. ఎన్ని ప్రకృతి విపత్తులు ఏర్పడినా.. సంక్షోభ పరిస్థితులు వెంటాడినా.. సంక్షేమం, అభివృద్ధి జిల్లాలో జోరుగా సాగింది. కరువు ఛాయలను తుడిపేసేందుకు పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సాకారంలోకి వచ్చింది. అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా.. ఎంత విషం చిమ్మినా.. బీఆర్ఎస్ పాలనలో ఆత్మస్థైర్యం సడలకు.. రాష్ట్రం ఏర్పాటు నుంచి నేటి వరకు పాలనలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పరంగా ముందు వరుసలో నిలిచింది. పారిశ్రామిక ప్రగతితో జిల్లా కొత్త పుంతలు తొక్కడమే కాదు.. తలసరి ఆదాయంలోనూ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ వేదికగా తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో సాధించిన ప్రగతి, సృష్టించిన ఆస్తులపై 'స్వేద' పత్రాన్ని విడుదల చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. టీవీలు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయిన జనం ఆసక్తిగా వీక్షించారు.

'ఎత్తిపోతల'కు కార్యరూపం..

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేసీఆర్ 2015 జూన్ 11న శంకుస్థాపన చేశారు. అయితే ఎత్తిపోతలను అడ్డుకునే కుట్రలో భాగంగా ప్రతిపక్షాలు కోర్టులో కేసులు వేయడంతో పనులకు అంతరాయం ఏర్పడింది. సీఎం కేసీఆర్ సంకల్ప బలంతో ఈ ఏడాదిఎత్తిపోతలకు పర్యావరణ అనుమతులు రావడంతో ఈ ఏడాది సెప్టెంబర్‌లో కేసీఆర్ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించారు. రూ.26,738కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ఎత్తిపోతలతో కరువు ప్రాంతాలకు పుష్కలంగా కృష్ణాజలాలు అందనున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట్ జిల్లాల్లోని 12.3లక్షల ఎకరాలకు సాగు నీరందడంతోపాటు, 1,228 గ్రామాలకు తాగునీరు అందనున్నది. పరిశ్రమల అవసరాలకు నీరందించడమే కాకుండా జంట నగరాలకు 50 ఎండ్ల నీటి భరోసాను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఉదండాపూర్ రిజర్వాయర్ కీలకం కాగా.. ఈ రిజర్వాయర్ కిందనే అత్యధికంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎనిమిది నియోజకవర్గాల్లో 6 లక్షల ఎకరాలపైగా ఆయకట్టుకు సాగునీరందనున్నది. ఉమ్మడి జిల్లాలోనే 1,100 చెరువులకు ఈ ఎత్తిపోతల నీటితో నింపనున్నారు. ఇప్పటికే కెనాల్స్ నిర్మాణాలకు ప్రభుత్వం టెండర్లను ఖరారు చేసింది. అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా.. ఎంత విషం చిమ్మినా.. బీఆర్ఎస్ పాలనలో ఆత్మస్థైర్యం సడలకు.. రాష్ట్రం ఏర్పాటు నుంచి నేటి వరకు పాలనలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పరంగా ముందు వరుసలో నిలిచింది. పారిశ్రామిక ప్రగతితో జిల్లా కొత్త పుంతలు తొక్కడమే కాదు.. తలసరి ఆదాయంలోనూ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ వేదికగా తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో సాధించిన ప్రగతి, సృష్టించిన ఆస్తులపై 'స్వేద' పత్రాన్ని విడుదల చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. టీవీలు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయిన జనం ఆసక్తిగా వీక్షించారు.



- 2014 సంవత్సరం నుంచి జిల్లాలో 66,252 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ధిచేకూరింది. ఇందుకుగాను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.500కోట్ల వరకు వెచ్చించింది.
- గత తొమ్మిదిన్నరేండ్లలో ఆర్ అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.1,027కోట్ల వ్యయంతో, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.వెయ్యికోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన రోడ్ల నిర్మాణాలతో మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది.
- 2018 సంవత్సరం నుంచి 11 విడతలుగా నిర్విఘ్నంగా రూ.3,337.04కోట్ల రైతుబంధు సాయం రైతులకు అందింది. 2018 ఆగస్టు 14 నుంచి రైతుబీమా పథకం అమలవుతుండగా జిల్లాలో ఇప్పటివరకు 4,413 మంది రైతు కుటుంబాలకు రూ.200. 20కోట్ల సాయం అందింది.

- జిల్లాలో రూ.132.95కోట్ల వ్యయంతో చేపట్టిన మరమ్మత్తులతో బాగుపడ్డ 952 చెరువులు రెండు పంటలకు పుష్కలంగా జలాలను అందించి ఏండ్లతరబడిగా దగాపడ్డ జిల్లా ప్రజల బతుకు చిత్రాన్ని పూర్తిగా మార్చివేశాయి.

- ప్రస్తుతం జిల్లాలో రోజువారీ సగటు విద్యుత్ వాడకం 21.46మి.యూ. ఉండగా.. అత్యధిక విద్యుత్ డిమాండ్ 784.73మెగావాట్లు ఉంటున్నది. మెరుగైన విద్యుత్ సరఫరా కోసమే ప్రభుత్వం 3,198కోట్లను ఖర్చుచేసింది. రూ.1386కోట్లతో కొత్తగా 27,516 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం ఏర్పడినాటికి జిల్లాలో 33/11కేవీ సబ్‌స్టేషన్లు 181 ఉండగా.. కొత్తగా 276 సబ్‌స్టేషన్లు ఏర్పాటు అయ్యాయి. జిల్లాలో ఉన్న1,20,713 వ్యవసాయ కనెక్షన్లకు 24 గంటలు నిరంతరాయంగా పూర్తి ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతున్నది.
- మత్స్యకారులకు రూ.5.60కోట్ల నిధులతో 8.59కోట్ల చేపపిల్లలను పంపిణీ చేయగా, 41,753 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి అయ్యాయి. ఫలితంగా.. కేవలం ఏడేండ్లలోనే ఈ పథకం ఆక్షరాలా రూ.565.98కోట్ల సంపదను సృష్టించింది.
- మొదటి విడతలో రూ.1.32కోట్లను వెచ్చించి 11,685 యూనిట్లను గొల్ల, కురుమలకు పంపిణీ చేయగా.. రూ.300కోట్లను వెచ్చించి ఈ ఏడాది జూన్ నుంచి రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రక్రియ కొనసాగుతున్నది.

తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదు

దోమ, డిసెంబర్ 24: తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదని సర్పంచుల సంఘం దోమ అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. అసెంబ్లీ సెషన్స్‌లో అధికార పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి శ్వేత పత్రం విడుదల చేసి గత పాలకుల హయాంలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందన్న విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని స్వేదపత్రం పేరుతో తెలంగాణ భవన్‌లో ఆదివారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న ప్రసంగాన్ని దోమ మండల కేంద్రంలో తన నివాసంలో స్థానిక సర్పంచ్ రాజిరెడ్డి టీవీలో వీక్షించి అట్టి విషయమై స్పందించిన ఆయన తొమ్మిదిన్నర ఏండ్ల లో తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యయనమని తెలుపుతూ తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ సృష్టించిన సంపదను తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా కేటీఆర్ స్వేద పత్రం రిలీజ్ చేశారన్నారు.

పవర్ ప్రజెంటేషన్‌ను టీవీల్లో ఆసక్తిగా తిలకించిన యువత

పరిగిటౌన్, డిసెంబర్ 24 : తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పవర్ ప్రజెంటేషన్ ఇవ్వడాన్ని చాలా గ్రామాల్లో యువకులు, పార్టీ అభిమానులు టీవీల ముందు కూర్చొని ఆసక్తిగా తిలకించారు. రైతులకు సాగు నీరందించి చెరువులు, ప్రాజెక్టులను అభివృద్ధి పర్చిన ప్రభుత్వాన్ని ప్రశంసించకుండా అప్పుల పాలు చేసిందని బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని పరిగి మండల పరిధిలోని కాళ్లాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ సూచించారు. గతంలో వలసలు ఉండే పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసి వలసలు పోకుండా చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించి ప్రతిఫలాలు అందిస్తున్నారన్నారు. కేటీఆర్ ఐటీ శాఖమంత్రిగా పనిచేసిన సమయంలో హైదరాబాద్ ఐటీని ఎంత అభివృద్ధి చేశాడో ప్రజలకు తెలుసని అభివృద్ధిని రాజకీయాలు చేయరాదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఆరోపణలు సరికావు..

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందనడంలో అతిశయోక్తి లేదు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలు, పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు ఏమాత్రం సరికావు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందనడం సరికాదు. గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది. ఇది ఎంతవరకు సమంజసమో వారికే అర్థమవ్వాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేసిన స్వేద పత్రంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడిన అంశాలను క్రియర్‌గా వివరించారు. కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్ నాయకుల తీరు మారాలి.

- తెప్లెన్ అంజన్‌గౌడ్,
ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, అంతారం, చేవెళ్ల

తల'సిరి'లో అగ్రగామిగా జిల్లా ..

టీఎస్ఐపాస్ ఏర్పాటు తర్వాత జిల్లాలో పరిశ్రమల జాతర కొనసాగి ఫాక్స్‌కాన్ వంటి జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు తమ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు క్యూ కట్టాయి. ప్రత్యేక రాష్ట్రం తర్వాత 1,252 యూనిట్లను రూ.47,062 కోట్ల పెట్టుబడులతో ప్రారంభించి 5,15,851 మందికి ఉపాధి కల్పించారు. రూ.274.07 కోట్ల వ్యయంతో 470 సూక్ష్మ తరహా పరిశ్రమలు, రూ.2069.81 కోట్ల వ్యయంతో 541 చిన్నతరహా పరిశ్రమలు, రూ.1,031.1కోట్ల వ్యయంతో 67 మధ్య తరహా పరిశ్రమలు, 4,140.45కోట్ల వ్యయంతో 83 పెద్ద తరహా పరిశ్రమలు, రూ.39,546.77 కోట్ల వ్యయంతో 91 మెగా భారీ తరహా పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటయ్యాయి. అలాగే..స్వరాష్ట్రంలో పలు పారిశ్రామిక పార్కులు పెద్ద ఎత్తున జిల్లాలో ఏర్పాటయ్యాయి. ఐటీ ఉద్యోగులతోపాటు భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి మెండుగా లభిస్తున్నది. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన కూలీలు వలస వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. దీనికితోడు రియల్ ప్రభావం నేపథ్యంలో జిల్లా తలసరి ఆదాయం గణనీయంగా పెరిగి రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా టాప్ పన్‌లో నిలిచింది.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందే జీఆర్ఎస్..

స్వరాష్ట్రం సాధించుకుని అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచి దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి చెందుతున్నది. నెలలు వారిని నేలలో చల్చని పంటపోలాలతో కళకళ లాడేలా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి అప్పులు చేసి దానికి రెండితలు ఆస్తులు కూడ బెట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుంది. అన్ని వర్గాలు, అన్ని మతాలకు సమస్యాయం చేస్తూ, కరోనా లాంటి కఠిన సమయంలో సంక్షేమ పథకాలను అమలు పరిచిన ఘనత మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు దక్కుతున్నది. ఉమ్మడి పాలనలో ప్రత్యేక తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారంలోకి వెళుతుంది అని ఆంధ్ర పాలకులు అంటే, వారి మాటలు అబద్దం చేస్తూ 24 గంటల కరెంటును తెలంగాణ ప్రజలు, రైతాంగానికి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.

శ్వేత పత్రాలు అంకెల గారడి..

తెలంగాణ రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను పణంగా పెట్టిన నాయకుడు కేసీఆర్. రాష్ట్రం లోని వర్గాలను ఆలోచిపజేసి, దేశంలోనే అన్ని పార్టీలను ఏకంచేసి, కేంద్రంలోని అధికార పార్టీ కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. వచ్చిన రాష్ట్రాన్ని ఈ దివాలకోరు నాయకులకు అప్పజెప్పి ఉరుకుంటే తెచ్చిన తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగం లేదని బాగా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరుతో రాజకీయ పార్టీగా ఏర్పాటు చేసి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన 3గంటల కరెంటు చాలదని అనుకుని ప్రజలతో 24గంటల కరెంట్ కోసం పక్క ప్రణాళికలు సిద్ధం చేసి అమల్లోకి తెచ్చిన నాయకుడు కేసీఆర్. అదే ఆలోచనతో రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఇంటింటికీ తాగు నీరు అందించాలని మిషన్ భగీరథ పథకం అమలు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మాత్రం ప్రజలకు అన్ని అబద్దాలు చెబుతూ, అంకెల గారడితో ప్రజలకు రాష్ట్రం మొత్తం అప్పుల్లో కూరుకుపోయింది. ఇక మేము ఏమి చేయలేమని, వారిచ్చిన హామీలను తుంగలో తొక్కే ఆలోచన చేస్తున్నది. వారొచ్చిన పక్షం రోజుల్లోనే మాటిచ్చిన నిరుద్యోగ భృతికి ఎగనామం పెట్టేశారు. ఆసెంబ్లీలో వారు ప్రవేశపెట్టిన శ్వేత పత్రాలు అంకెల గారడి, అబద్దాల పుట్ట. దానికి సమాధానం చెప్పే అవకాశం ఇవ్వకుండా అధికార పక్షం అసెంబ్లీని వాయిదా వేసి పారిపోయింది.

- మాధవగౌడ్, చేవెళ్ల మండలం, కమ్మెట గ్రామం

- తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధిపై స్వేదపత్రం విడుదల చేసిన జీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జీఆర్ఎస్ హయాంలో జిల్లాకు మంజూరైన ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్, ఆయుష్ కాలేజీలు
- అందుబాటులోకి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్
- పరిశ్రమల పర్యాటంతో రూ.1530 కోట్ల పెట్టుబడులు
- జిన్‌గుర్తి, అర్కతలలో ఫుడ్ ఇండస్ట్రియల్ పార్కులు
- రూ.1500 కోట్లతో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి. వంతెనల నిర్మాణం

అభివృద్ధిలో వికసించిన 'వికారాబాద్'

వికారాబాద్, డిసెంబర్ 24, (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వికారాబాద్ జిల్లా వికసించింది. తొమ్మిదిన్నరేండ్లలో కనీవినీ ఎరుగని అభివృద్ధి జరిగింది. ఆస్తులు కాదు అప్పులు పెరిగాయన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆరోపణలపై తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వేదపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు సాగు నీరందించేందుకుగాను పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి 80 శాతం పనులు పూర్తి చేసిన విషయం వెల్లడించారు. అంతేకాకుండా ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరందించి ప్రజల దాహార్తిని తీర్చిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర పథకాలతోపాటు జిల్లా ఏర్పాటు చేయలనే వికారాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్షను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చింది. అంతేకాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే జిల్లాలో గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంలో కనీవినీ ఎరుగని అభివృద్ధికిగాను బీఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటునందించింది. పూర్తిగా గ్రామీణ ప్రాంతంతో కూడిన వెనుకబడిన జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకుగాను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నుంచి రెండో జిల్లాలో 2,94,705 నల్లా కనెక్షన్లను ఏర్పాటు చేయడంతో ప్రతీ ఆవాసానికీ మిషన్ భగీరథ ద్వారా శుద్ధ జలాలు అందుతున్నాయి.

ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని వికారాబాద్ ప్రాంతం జిల్లాగా ఏర్పాటైన అనంతరం జిల్లా అంతటా ఎంతో ప్రగతి జరిగింది.

జిల్లాగా ఆవిర్భవించిన అనంతరం జిల్లాకు వివిధ అభివృద్ధి పనులకుగాను బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.7వేల కోట్ల వరకు నిధులను విడుదల చేసింది. ప్రధానంగా జిల్లాలోని మెమిన్‌పేట్ మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎల్‌ఎన్టానిక్ వాహనాల పెరిఫెరాల తయారీ యూనిట్ అయిన మొబిలిటీ వ్యాలీ జిల్లాకు మణిహారంగా మారనుంది. రూ.50 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా మొబిలిటీ వ్యాలీని ప్రభుత్వం టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తుంది.

పేదలకు నత్తర వైద్య సేవలు

జిల్లాలో పేద ప్రజలకు నత్తర వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీని అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ఆయుష్ దవాఖాన, క్యాన్సర్ బాధితులకు చికిత్స అందించేందుకుగాను పాలియేటివ్ కేర్ కేంద్రాన్ని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసింది. అంతే కాకుండా నర్సింగ్ కాలేజీతోపాటు మాతాశిశు సంరక్షణ ఆసుపత్రితోపాటు మున్సిపాలిటీల్లో బస్తీ దవాఖానాలు, గ్రామ పంచాయతీల్లో పల్లె దవాఖానలను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందుబాటులోకి తీసుకువచ్చి పేదలకు ప్రాథమికస్థాయిలోనే వైద్య సేవలనందిస్తున్నారు. అదేవిధంగా తొమ్మిదిన్నరేండ్లలో జిల్లాలోని రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరయ్యాయి. తాండూరులో కాలుష్యాన్ని తగ్గించేందుకుగాను బైపాస్ రోడ్డును మంజూరు చేయడంతోపాటు మెజార్టీ గ్రామ పంచాయతీలకు రోడ్లులేని పరిస్థితి నుంచి ప్రతీ గ్రామానికి రోడ్లను నిర్మించడంతోపాటు గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి లింక్ రోడ్ల ఏర్పాటు వరకు జిల్లాలో అభివృద్ధి వేగవంతమైంది. జిల్లాలో రూ.1500 కోట్లతో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి, వంతెనల నిర్మాణం చేపట్టారు. అదేవిధంగా తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతోపాటు మున్సిపాలిటీల సంఖ్యను పెంచి మున్సిపాలిటీలను సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులిచ్చి కనివిని ఎరుగని అభివృద్ధి చేసింది. అదేవిధంగా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కూడా వేగంగా జరుగుతుంది. మరోవైపు జిల్లాలోని జిన్‌గుర్తి, అర్కతలలో ఫుడ్ ఇండస్ట్రియల్ పార్కులను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. పారిశ్రామికరంగంలో ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసింది. అంతే కాకుండా పరిశ్రమల ఏర్పాటుతోపాటు వికారాబాద్ జిల్లాకు రూ.1530కోట్ల పెట్టుబడులు రావడం గమనార్హం. అంతేకాకుండా సబ్బండ వర్గాల సంక్షేమానికిగాను అధిక ప్రాధాన్యతనిచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు బీఆర్ఎస్ భవన్, గిరిజన భవన్‌లను కూడా మంజూరు చేసింది.